
20-03-2025
గురువారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 180 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి












## అస్ట్రోనాట్స్ సేఫ్ ల్యాండ్

2 లో

తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ 202526 ప్రవేశపెట్టారు. 202526 బడ్జెట్ అంచనాలు ఇలా ఉన్నాయి. 202526 ఆర్థిక సంవత్సరానికి మొత్తం వ్యయం 3,04,965 కోట్లు (3 లక్షల 4 వేల 965 కోట్ల రూపాయలు) కాగా, రెవెన్యూ వ్యయం 2,26,982 , మూలధన వ్యయం రూ. 36,504 కోట్లు అని భట్టి విక్రమార్క వెల్లడించారు. పారదర్శకత, జవాబుదారీతనంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని అటు అభివృద్ధితో పాటు ఇటు సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం అన్నారు. శాసనమండలిలో శ్రీధర్ బాబు బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు.



# సంక్షేమానికే పట్టం
# 3,04,965కోట్లు

**జయభేరి, హైదరాబాద్, మార్చి 19:**

తెలంగాణ స్థూల రాష్ట్ర ఉత్పత్తి (GSDP) 16,12,579 కోట్లు. గత ఏడాదితో పోల్చితే 10.1 శాతం వృద్ధిరేటు నమోదైంది. దేశ జీడీపీ 3 కోట్ల 31 లక్షల 3 వేల 215 కోట్ల రూపాలు కాగా, వృద్ధిరేటు 9.9 శాతం. తెలంగాణ తలసరి ఆదాయం రూ. 3,79,751 కాగా, వృద్ధిరేటు 9.6 శాతం. దేశ తలసరి ఆదాయం రూ.2,05,579, కాగా వృద్ధిరేటు 8.8 శాతం. దేశ తలసరి ఆదాయంతో పోల్చితే తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.1,74,172 ఎక్కువగా ఉంది.

**తెలంగాణ బడ్జెట్ సమగ్ర స్వరూపం..**

తెలంగాణ వార్షిక బడ్జెట్ 2025 రూ.3,04,965
రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
శాఖలవారీగా కేటాయింపులు ఇలా..
పౌరసరఫరాల శాఖ రూ.5,734 కోట్లు
వ్యవసాయ శాఖ రూ.24,439 కోట్లు.
విద్యా రంగం రూ.23,108 కోట్లు
పశు సంవర్ధకం రూ.1,674 కోట్లు
పంచాయతీరాజ్ శాఖ రూ.31,605 కోట్లు
కార్మిక శాఖ రూ.900 కోట్లు
మహిళా, శిశు సంక్షేమశాఖ రూ.2,862 కోట్లు
బీసీల సంక్షేమం రూ.11,405 కోట్లు
ఎస్టీల సంక్షేమం రూ.17,169 కోట్లు
ఎస్సీల సంక్షేమం రూ.40,232 కోట్లు
మైనార్టీ సంక్షేమం రూ.3,591 కోట్లు
చేనేత రంగం రూ.371 కోట్లు
ఐటీ రంగం రూ.774 కోట్లు
పరిశ్రమల శాఖ రూ.3,527 కోట్లు
నీటిపారుదల శాఖ రూ.23,373 కోట్లు
అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ రూ.17,677 కోట్లు
హైదరాబాద్ సిటి డెవలప్మెంట్ రూ.150 కోట్లు
రోడ్లు భవనాల శాఖ రూ.5907 కోట్లు
హోం శాఖ రూ.10,188 కోట్లు
అడవులు, పర్యావరణ శాఖ రూ.1,023 కోట్లు
క్రీడా శాఖ రూ.465 కోట్లు
దేవాదాయ శాఖ రూ.190 కోట్లు

## రైతు భరోసా పథకానికి 18 వేల కోట్లు

తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. రైతులకు పంట కోసం ఆర్థిక సాయం చేయడానికి బడ్జెట్ ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లను కొనుగోలు చేసేందుకు పెట్టుబడి సాయం కోసం బడ్జెట్ లో కేటాయింపులు చేసింది. రైతులకు పంట పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా పథకానికిగానూ పద్దెనిమిది వేల కోట్ల (రూ.18,000 కోట్లు) రూపాయలు తెలంగాణ వార్షిక బడ్జెట్ 202526లో కేటాయించారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వచ్చే వార్షిక సంవత్సరానికిగానూ తెలంగాణ బడ్జెట్ ను శాసనసభలో ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రవేశపెడుతున్న తొలి పూర్తి స్థాయి బడ్జెట్ కావడంతో అంచనాలు పెరిగిపోయాయి.రైతులకు గత ప్రభుత్వం ఏడాదికి రూ.10 వేలు పంట పెట్టుబడి సాయం ఇచ్చేంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పెట్టుబడి సాయాన్ని ఎకరానికి రూ.12 వేలకు పెంచి అమలు చేస్తోంది. ఖరీఫ్ సీజన్ కు రూ.6 వేలు, రబీ సీజన్లో పంట పెట్టుబడి సాయం రూ.6 వేల చొప్పున ఏడాదికి రెండు సార్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు.

...మిగతాది 2 లో

## ఆరు గ్యారంటీలకు 56 వేల కోట్లు

తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యాంరటీల అమలుకు కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. నేడు తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో ప్రభుత్వం 56,084 కోట్లు కేటాయించింది. ప్రభుత్వం బుధవారం శాసన సభలో 3,04,965 కోట్ల బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. శాఖల వారీగా కేటాయింపులు జరిపిన రేవంత్ సర్కార్ ఆరు గ్యారంటీల అమలు కోసం బడ్జెట్ లో 56,084 కోట్లను కేటాయించింది. 1). మహా లక్ష్మి పథకం (ఉచిత బస్సు) అమలుకు 4,305 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. 2). ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం 12,751 కోట్లు కేటాయించారు. 3). గృహ జ్యోతి పథకానికి (200 యూనిట్ల ఉచిత విద్యుత్ ) గాను 2080 కోట్లు కేటాయించింది. 4). రైతు భరోసాకు 18 వేల కోట్లను ఈ బడ్జెట్ లో కేటాయించడం జరిగింది. 5). రాజీవ్ యువ వికాసం కోసం ఆరు వేల కోట్లను బడ్జెట్ లో కేటాయించడం జరిగింది. 6). చేయూత పింఛన్ల కోసం రూ. 14 వేల కోట్ల 861 ను కేటాయించింది. సన్న బియ్యానికి బోనస్ చెల్లింపుల కోసం 1800, 1400 రాజీవ్ ఆరోగ్య శ్రీ కోసం, 700 గ్యాస్ సిలిండర్ సబ్సిడీ కోసం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం 600 కోట్లను బడ్జెట్ లో కేటాయించింది.

## ఇందిరమ్మ ఇండ్లకు స్వీట్ న్యూస్

తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఇందిరమ్మ ఇండ్లు పథకం, ఇళ్ల పట్టాలపై కీలక ప్రకటన చేశారు. 22,500 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికిగానూ వార్షిక బడ్జెట్ అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం 2024, మార్చి నెలలో ప్రారంభించినట్లు తెలిపారు. అర్హులైన పేదలకు మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఆడబిడ్డల పేరుతోనే ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి కనీసం 3,500 చొప్పున రాష్ట్రం వ్యాప్తంగా మొత్తం 4 లక్షల 50 వేల (4,50,000) ఇండ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని ఆశలు రేకెత్తించింది. కానీ అర్హులైన పేదలకు చివరకు నిరాశ నిస్పృహలనే బీఆర్ఎస్ పాలన మిగిల్చింది. అసంపూర్తిగా నిలిచిపోయిన గృహాలలో 34 వేల 5 వందల నలభై ఐదు (34,545)

...మిగతాది 2 లో

## ఈ బడ్జెట్లో ప్రజలకు దక్కేది గుండు సున్న

2 లో

## విద్యారంగాన్ని పటిష్టం చేస్తాం

**జయభేరి, విజయవాడ, మార్చి 19:**

వైసీపీ అనాలోచిత నిర్ణయాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అసర్ నివేదిక, 2018లో పాఠశాలల్లో సదుపాయాలు, విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉండి, 202224 మధ్యకాలంలో పతనం కావడంపై శాసనమండలిలో సభ్యులు దువ్వారపు రామారావు, పి.అశోక్ బాబు, బి.తిరుమలనాయుడు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానం ఇచ్చారు. 201424 మధ్య పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను బేరీజు వేస్తే .. వైసీపీ పాలనలో ఐదో తరగతి విద్యార్థులు రెండో తరగతి తెలుగు పుస్తకం చదివేందుకు ఇబ్బందిపడ్డారు. 2014లో 57శాతం మంది విద్యార్థులు చదవగలిగితే, జగన్ రెడ్డి పాలనలో 37.5 శాతానికి పడిపోయిందని అసర్ నివేదిక స్పష్టం చేసిందని నారా లోకేష్ తెలిపారు. 8వ తరగతి విద్యార్థులు రెండో తరగతి తెలుగు పుస్తకాన్ని 2014లో సుమారు 80శాతం మంది చదవగలిగితే.. 2024కు వచ్చేనాటికి 53శాతానికి

...మిగతాది 2 లో



## కేసును కొట్టేసిన తెలంగాణ హైకోర్టు

**జయభేరి, హైదరాబాద్, మార్చి 19:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై గతంలో నమోదైన ఓ కేసుని హైకోర్టు కొట్టివేసింది. ఎఫ్ఐఆర్ ని క్వాష్ చేయాలంటూ ఆయన వేసిన పిటిషన్ ని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం కేసుని కొట్టివేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో రేవంత్ రెడ్డికి ఊరట లభించినట్టయింది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి జన్వాడలో ఫామ్ హౌస్ వ్యవహారం ఇటీవల కూడా రాజకీయ దుమారానికి కారణం అయింది. అయితే 2020లో ఈ ఫామ్ హౌస్ వ్యవహారంలో జరిగిన ఓ ఘటనలో రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. 2020 మార్చిలో రేవంత్ రెడ్డిపై కేసు నమోదైంది.జన్వాడ ఫామ్ హౌస్ పై డ్రోన్ ఎగరవేయడాన్ని తప్పుగా చిత్రీకరించారు. డ్రోన్ ఎగరవేసినందుకు గాను నార్సింగి పోలీసులు రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు అప్పట్లో ఆయన్ను అరెస్ట్ చేశారు కూడా.

...మిగతాది 2 లో



మొదటిపేజీ తరువాయి

## రైతు భరోసా పథకానికి 18 వేల కోట్లు

తెలంగాణ వార్షిక బడ్జెట్ 2025, 26 మొత్తం వ్యయం 3,04,965 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం 2,26,982, మూలధన వ్యయం రూ. 36,504 కోట్లు అని భట్టి విక్రమార్క బడ్జెట్ లో ప్రతిపాదించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది జనవరి 26 తేదీన 4 పథకాలను ప్రవేశపెట్టింది. రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తెలంగాణ రైతు భరోసా పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం కింద రైతులకు రెండు విడతలుగా ఏడాదికి ఒక్కో సాగు చేసే ఎకరానికి 12 వేల రూపాయల పంట పెట్టుబడి సాయం అందుతుంది. సాగుకి యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తామని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, అవకతవకలకు అడ్డుకట్ట వేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. గ్రామ సభలలో దరఖాస్తులు తీసుకుని, సాగుకు యోగ్యంకాని భూమిని గుర్తించి ప్రజాధనం వృథాను అరికట్టినట్లు చెప్పారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటున్నాం. రాష్ట్రంలో సన్న రకాల వరి సాగు పెరిగింది. గత ఖరీఫ్ తో పోల్చితే అదనంగా 15 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. గతంలో 25 లక్షల ఎకరాలు సాగు చేయగా, 40 లక్షల ఎకరాలకు పెరిగిందని భట్టి విక్రమార్క తెలిపారు. రైతులకు గిట్టుబాట ధర కల్పిస్తున్నాం. సన్న వడ్లు పండించిన రైతులకు రూ.1206 కోట్లు బోనస్ చెల్లించాం. ఖరీఫ్ లో 8,332 కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేశాం. ధాన్యం తడవకుండా మార్కెట్ యార్డులలో రూ.181 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. 2024,25 ఖరీఫ్ సీజన్లో 10 లక్షల 35 వేల 484 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి 12 వే 5 వందల 11 కోట్ల మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేసినట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు స్వీట్ న్యూస్

నిర్మాణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మూడు వందల ఐదు కోట్ల మూడు లక్షల రూపాయల (305.03 కోట్లు) నిధులను కేటాయించింది. ఔటర్ రింగు రోడ్డుని ఆనుకొని హైదరాబాద్ సిటీ నలువైపులా శాటిలైట్ టౌన్ షిప్ లు ఏర్పాటు చేసి, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండేలా ఇండ్లను నిర్మించే ప్రణాళిక రూపొందిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు.

**గృహజ్యోతిని విజయవంతంగా అమలు చేస్తున్నాం**

తెలంగాణలో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. ఎన్నికల హామీలైన ఆరు గ్యారంటీలలో భాగంగా విద్యుత్ ఛార్జీల బారం లేకుండా ప్రభుత్వం ఊరట కలిగిస్తోంది. ఈ ఉచిత్ విద్యుత్ పథకం ద్వారా 50 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని భట్టి విక్రమార్క తెలిపారు. గృహజ్యోతి పథకం కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఒక వెయ్యి ఏడు వందల డెబ్బై ఐదు కోట్ల పదిహేను లక్షల రూపాయలను విద్యుత్ సంస్థలకు సబ్సిడీగా చెల్లించినట్లు పేర్కొన్నారు.

## కేసును కొట్టేసిన తెలంగాణ హైకోర్టు

అంతే కాదు కోర్టు రిమాండ్ విధించడంతో రేవంత్ రెడ్డి 18 రోజులు జైలులో గడపాల్సిన పరిస్తితి వచ్చింది. అప్పట్లో దీన్ని రాజకీయ కక్షసాధింపుగా ప్రతిపక్షాలు దుయ్యబట్టాయి. అన్యాయంగా రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారంటూ కాంగ్రెస్ ఆందోళనకు దిగింది.కేవలం ఫామ్ హౌస్ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ ని ఎగరేసినందుకు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేయడం అన్యాయం అని కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. అప్పట్లో అధికారాన్ని అడ్డు పెట్టుకుని బీఆర్ఎస్ అరాచక పాలన జరిపించిందని అన్నారు. దీనిపై తీవ్ర విమర్శలు చెలరేగడంతో బీఆర్ఎస్ కూడా భయపడింది. ఆ తర్వాత బీఆర్ఎస్ భయమే నిజమైంది. ఆ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. చివరకు అధికార మార్పిడి వరకు అది దారితీసింది.ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తర్వాత రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. జన్వాడ ఫామా హౌస్ లెక్కలు తేల్చడానికి ఆయన సిద్ధమయ్యారు. అయితే అప్పటికే కేటీఆర్ ప్లేట్ ఫిరాయించారు. అది తన ఫామ్ హౌస్ కాదని, స్నేహితుడిదని, కావాలంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై రాజకీయ దుమారం కొనసాగుతున్న వేళ.. రేవంత్ రెడ్డిపై కేసుని తెలంగాణ హైకోర్టు కొట్టివేయడం విశేషం. అది రాజకీయ కక్షసాధింపుకోసం పెట్టిన కేసని, జన్వాడ ఫామ్ హౌస్ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని, అక్కడ డ్రోన్ ఎగురవేసినందుకు కేసు పెట్టి వేధించడం సరికాదని రేవంత్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టులో తన వాదనలు వినిపించారు. దీంతో తెలంగాణ హైకోర్ట్..నార్సింగి పీఎస్ లో నమోదైన ఎఫ్ఐఆర్ ని కొట్టివేస్తూ ఉత్తర్వులిచ్చింది. దీంతో రేవంత్ రెడ్డికి ఈ కేసులో ఊరట లభించినట్టయింది. అటు కాంగ్రెస్ నేతలు కూడా హర్షం వ్యక్తం చేశారు. అప్పట్లో బీఆర్ఎస్ రాజకీయ కక్షసాధింపులకు పాల్పడిందనే విషయం మరోసారి రుజువైందని అంటున్నారు.

## విద్యారంగాన్ని పటిష్టం చేస్తాం

పడిపోయింది. మూడో తరగతి విద్యార్థుల్లో 85శాతం మంది విద్యార్థులు కనీసం రెండో తరగతి టెక్స్ట్ బుక్ చదవలేకపోతున్నారని.. ఐదో తరగతి విద్యార్థుల్లో 63 శాతం విద్యార్థులు బేసిక్ గ్రేడింగ్ చేయలేకపోతున్నారని లోకేష్ తెలిపారు. 8వ తరగతి విద్యార్థులను పరిశీలిస్తే.. కనీసం 50శాతం మంది విద్యార్థులు ఫ్లూయెంట్ గా మాట్లాడలేకపోతున్నారు. 3వ తరగతి పిల్లలను చూస్తే 60శాతం మంది బేసిక్ సబ్ ట్రాక్షన్ చేయలేకపోతున్నారు. 8వ తరగతి పిల్లలను చూస్తే 55శాతం మంది బేసిక్ డివిజన్ కూడా చేయలేకపోతున్నారు. 90శాతం మంది మూడో తరగతి విద్యార్థులకు బేసిక్ ఫౌండేషన్ న్యూమరసీ స్కిల్స్ కూడా లేవని అసర్ నివేదిక తేటతెల్లం చేసిందన్నారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కలిపి సుమారు 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. ఇప్పుడు ఆ సంఖ్య 33.4 లక్షలుగా ఉంది. వైసీపీ పాలనలో అనాలోచిత నిర్ణయాలు, చర్చ లేకుండా సంస్కరణలు తీసుకువచ్చి విద్యార్థులు, ఉపాధ్యాయులపై, తల్లిదండ్రులపై రుద్దారు. 117 జీవోలో స్థానిక అంశాలను పరిగణనలోకి తీసుకోకపోవడంతో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చేరారు. కూటమి ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు 10,15 సంస్కరణలు తీసుకువస్తున్నాం. బోధనలో సాంకేతికతను జోడిస్తాం. ఉపాధ్యాయులు కూడా పాఠాలు బోధించిన తర్వాత 60సెకన్ల వీడియో ప్రదర్శించి ఆ పాఠాన్ని సమ్మప్ చేసి, క్లిక్కర్ టెక్నాలజీ ద్వారా పిల్లలను అసెస్ చేస్తాం. అక్కడి నుంచి ప్రిస్కిప్టివ్ హోంవర్క్ ఇస్తాం. మెగా టీచర్ పేరెంట్ మీటింగ్ ఇప్పటికే నిర్వహించాం. వచ్చే విద్యా సంవత్సరంలో రెండు సార్లు నిర్వహిస్తాం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పిల్లల మధ్య ఇంటరాక్షన్ కోసం అద్భుతమైన ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డును కూడా రూపొందించడం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో వైసీపీ హయాంలో ఎంతమంది విద్యార్థులు ఏ స్కూల్ లో చదువుతున్నారో డేటా లేదని, విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన బొత్స.. డేటా ఎందుకు లేదో సమాధానం చెప్పాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్ విద్యలో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గారనే వ్యాఖ్యలకు నేను కట్టుబడి ఉన్నా. బొత్స మంత్రిగా ఉన్నప్పుడు పాఠశాల విద్యలో ఎంతమంది విద్యార్థులు చదివారో లెక్కలు చెప్పాలని సవాల్ చేశారు. దీ 2017లో ఇంగ్లీష్ లో భారతదేశంలో నాలుగో స్థానంలో ఉన్నాం. వైసీపీ హయాంలో 14 స్థానానికి ఎందుకు పడిపోయామో సమాధానం చెప్పాలన్నారు. ఐబీ విషయానికి వస్తే కేవలం ఒక కన్సల్టింగ్ రిపోర్ట్ కోసం రూ.4.86కోట్లు ఖర్చు పెట్టారు. ఐబీ కరిక్యులమ్ అమలు చేశామని ఎలా చెబుతారు? ఏ పాఠశాలలో అమలు చేశారు ఐబీ? సమాధానం చెప్పాలి. సీబీఎస్ఈ విషయంలో విద్యార్థులను సన్నద్ధం చేయలేదు. మాక్ టెస్ట్ నిర్వహిస్తే కనీసం ఒక సబ్జెక్ట్ లో 90శాతం మంది ఫెయిల్ అయ్యారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వకుండా, పిల్లలను సన్నద్ధం చేయకుండా సీబీఎస్ఈ తీసుకువచ్చారని ఆరోపించారు. నూటికి నూరు శాతం ఉపాధ్యాయులు పాఠాలే చెప్పాలనే విధానానికి కట్టుబడి ఉన్నామని లోకేష్ తెలిపారు.సింగిల్ టీచర్స్ స్కూల్స్ విషయానికి వస్తే 12,512 పాఠశాలల్లో సింగిల్ టీచర్ ఉన్నారు. ఇది వాస్తవం. 30శాతం పాఠశాలల్లో సింగిల్ టీచర్ ఉన్నారు. అందుకే మోడల్ ప్రైమరీ స్కూళ్ల కింద కనీసం 7,8 వేల ప్రైమరీ స్కూల్స్ వస్తే ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడిని అందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఏపీ రాష్ట్ర ఉపాధ్యాయ బదిలీల క్రమబద్ధీకరణ బిల్లు2025 ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఏపీ ఎడ్యుకేషన్ యాక్ట్1982లో లీగల్ అథారిటీ ఆనాడు కల్పించడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కూడా 1100 మంది ఉపాధ్యాయులను ఏకపక్షంగా ట్రాన్స్ ఫర్ చేశారు. కోర్టు జోక్యం చేసుకుని రద్దు చేయడం జరిగింది. కావాలని కొంతమందిపై రాజకీయ కక్షతో బదిలీలను నిలిపివేశారు. గడచిన ఐదేళ్లలో అనేక లిటిగేషన్స్ వచ్చాయి. అనేకసార్లు కోర్టులు కూడా జోక్యం చేసుకున్నాయి. ఒక యాక్ట్ తీసుకువచ్చి పారదర్శకంగా ఉపాధ్యాయ బదిలీలను చేపట్టాలనే లక్ష్యంతో పనిచేశాం. రాజకీయ జోక్యాన్ని నివారించాల్సిన అవసరం ఉంది. బోధనపైనే ఉపాధ్యాయులు దృష్టిపెట్టాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ఈ ఆన్ లైన్ ద్వారా ట్రాన్సపరెన్సీ, అకౌంటబులిటీ కూడా తీసుకువస్తాం. గ్రీవెన్స్ రిడ్రెసెల్ మెకానిజం కూడా ఈ బిల్లులో పొందుపర్చడం జరిగింది.

# అస్ట్రోనట్స్ సేఫ్ ల్యాండ్

## పూర్తిగా కోలుకోవడానికి 6 నెలల టైమ్

**వ్యోమనౌక మొరాయించడంతో తొమ్మిది నెలలుగా అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ లు భువిపై సురక్షితంగా అడుగుపెట్టారు.. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి మంగళవారం తిరుగుప్రయాణం అయిన సునీతా విలియమ్స్, విల్మోర్...**



భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారు జామున 3:27కి ఫ్లోరిడా తీరంలో సేఫ్ గా ల్యాండ్ అయ్యారు.. డ్రాగన్ వ్యోమనౌక సముద్ర తీరంలో ల్యాండ్ అవ్వగానే.. సహాయ బృందాలు రంగంలోకి దిగి.. క్రూ డ్రాగన్ను వెలికితీస్తాయి. ఆ తర్వాత ఆస్ట్రోనాట్ లను స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్' క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు.. ఊహించని సవాళ్లు, చారిత్రాత్మక క్షణాలతో నిండిన ఈ మిషన్ సేఫ్ గా ముగియడంతో ఆనందం వెల్లివిరిసింది. 286 రోజుల తర్వాత సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ మరో ఇద్దరు ఆస్ట్రోనాట్ లు సురక్షితంగా పుడమిని చేరినట్లు నాసా ప్రకటించింది..ఫ్లోరిడా తీరంలో స్పేస్ఎక్స్ క్రూ9 మిషన్ భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించిన క్షణాలను నాసా X, యూట్యూబ్, NASA+లో లైవ్ ప్రసారం చేసింది.. దివి నుంచి భువికి చేరిన వారిలో సునీతా విలియమ్స్, విల్మోర్ తో పాటు స్పేస్ఎక్స్ క్రూ9 వ్యోమగామి నిక్ హేగ్, రష్యన్ వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్ ఉన్నారు.వ్యోమగాముల జీవితం ఓ సాహసం. అంతరిక్షంలోకి వెళ్లడమే ఓ సాహసం అయితే అక్కడ వాతావరణాన్ని తట్టుకుని నిలబడటం, తిరిగి భూమిపైకి వచ్చిన తర్వాత ఈ వాతావరణంలోకి మారే సమయంలో వారి జీవన గమనం అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటుంది. అలాంటిది పలుమార్లు అంతరిక్షయానం చేసిన సునీతా విలియమ్స్ గతంలో చాలా సార్లు ఇలాంటి అనుభవాలను ఎదుర్కొన్నారు. అయితే ఈసారి ఆమెకి మరో పెద్ద సవాల్ ఎదురైంది. దాదాపు 9 నెలలపాటు అంతరిక్షంలో అక్కడి వాతావరణానికి అలవాటు పడిన ఆమె రేపటి నుంచి భూమి వాతావరణానికి అడ్జస్ట్ కావాల్సి ఉంటుంది.వ్యోమగాములు శారీరకంగా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటారు, మానసికంగా కూడా మరిన్ని సవాళ్లను వారు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి తక్కువ. స్పేస్ లో వారు ఉన్న ఆ కాస్త ప్లేస్ లోనే ఒంటరిగా జీవితం గడపాల్సి ఉంటుంది. అంతరిక్ష కేంద్రంలో మరో వ్యక్తి తోడు ఉన్నా కూడా ఇరుగు పొరుగుతో మాట్లాడినట్టు అక్కడ కబుర్లు, కాలక్షేపానికి చోటు ఉండదు. అందుకే నిరంతరం తమ శరీరాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ తిరిగి భూమిపైకి వెళ్లే సమయం వరకు ఆరోగ్యంగా ఉంటూ సమయం కోసం వేచి చూస్తుంటారు వ్యోమగాములు. అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి తక్కువ కాబట్టి.. దానికి తగ్గట్టే వారి జీవన విధానం మారిపోతుంది. ముఖ్యంగా గురుత్వాకర్షణ శక్తి లేకపోవడం వల్ల మానవ శరీరంలో కండరాలు ఇబ్బంది పడతాయి. వాస్తవంగా గురుత్వాకర్షణ శక్తి ఉంటే కండరాలకు పని ఉంటుంది. అది లేకపోవడం వల్ల కండరాలు ఎక్కువ కష్టపడాల్సిన అవసరం లేదు. ఒకరకంగా ఈ స్థితి కండరాల క్షీణతకు దారి తీస్తుంది.అంతరిక్షంలో మానవ శరీరంలోని ఎముకలు తమ ద్రవ్యరాశిని 1 నుంచి 2 శాతం కోల్పోతాయి. ఆస్టియో పోరోసిస్ లాగా ఎముకలకు నష్టం జరుగుతుంది. ఎముకల సాంద్రత తగ్గుతుంది, వాటిల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంది. భూమిపైకి వచ్చిన తర్వాత ఆ నష్టం నుంచి కోలుకోడానికి వారికి సరైన వ్యాయామం అవసరం. పూర్తిగా కోలుకోడానికి కనీసం 2 నుంచి 3 నెలల సమయం పడుతుందని అంచనా.అంతరిక్షం నుంచి భూమిపైకి వచ్చిన తర్వాత హృదయ స్పందనలు, రక్త సరఫరా వంటి వాటిల్లో కూడా సమతుల్యత లోపించే ప్రమాదం ఉంది. భూమిపైకి వచ్చిన తర్వాత వ్యోమగాములకు తరతిరగడం వంటివి సహజం. దీన్ని నివారించేందుకు వారికి రోజుల తరబడి బెడ్ రెస్ట్ అవసరమని చెబుతుంటారు వైద్యులు. తిరిగి వారు సాధారణంగా నడవడం, ఇతర పనులు చేసుకోడానికి తగిన సమయం ఇస్తారు.అంతరిక్ష కేంద్రంలో రక్తంతోపాటు శరీరంలోని ఇతర ద్రవాల ప్రవాహం ఎక్కువగా తలవైపునకు ఉంటుంది. అందుకే వ్యోమగాములకు ముఖాల వాపు సహజ లక్షణం. వారు భూమిపైకి తిరిగి వచ్చిన తర్వాత రక్తపోటులో అసహజ మార్పులు కనిపించవచ్చు. వారు పడుకొని ఉంటే రక్తపోటు సాధారణ స్థాయిలో ఉంటుంది. నిలబడితే మాత్రం రక్తపోటు తక్కువగా ఉండే ప్రమాదం ఉంది. అంతరిక్ష కేంద్రంలో బ్యాక్టీరియా, వైరస్ లకు చోటు ఉండదు కాబట్టి శరీరంలో ఉండే రోగ నిరోధక వ్యవస్థ కూడా పూర్తిగా చప్పబడి ఉంటుంది. భూమిపైకి తిరిగి వచ్చిన తర్వాత దాని అవసరం ఎక్కువగా ఉంటుంది. అయితే అప్పటికే బలహీన పడిన రోగనిరోధక వ్యవస్థ తిరిగి పూర్తిస్థాయిలో పనిచేయడానికి, శరీరానికి రక్షణ కవచంలా ఉండటానికి ఎక్కువ సమయం పట్టొచ్చు. అంతరిక్షంలో రేడియేషన్ ప్రభావానికి ఎక్కువగా శరీరం గురవుతుంది. భూమిపైకి తిరిగొచ్చిన తర్వాత ఆ ప్రభావం పూర్తిగా ఉండదు కాబట్టి దానికి తగినట్టు శరీరం సర్దుబాట్లు చేసుకోవాల్సి ఉంటుంది.వ్యోమగాములకు దృష్టి సమస్యలు కూడా సహజం. అంతరిక్షంలో ఎక్కువరోజులు గడిపి భూమిపైకి వచ్చిన తర్వాత కంటి సమస్యలు ఎదురవుతాయి. ఇవి దీర్ఘకాలికంగా వారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. స్పేస్ ఫ్లైట్ అసోసియేటెడ్ న్యూరో ఓక్యులర్ సిండ్రోమ్ వ్యోమగాముల్ని ఇబ్బంది పెడుతుంది.శారీరక సమస్యలు ఒక ఎత్తు అయితే, మానసిక సమస్యలు మరో ఎత్తు. అంతరిక్షంలో నెలల తరబడి ఒంటరిగా జీవనం సాగించిన వ్యోమగాములు, భూమిపైకి చేరుకోగానే రోజువారీ జీవితాన్ని గడిపేందుకు ఇబ్బంది పడతారు. ఈ సమయంలో వారికి మానసిక వైద్య నిపుణుల మద్దతు, కౌన్సెలింగ్ అవసరం. కుటుంబ సభ్యులు కూడా వారి మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని వారికి సహకరించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో తీవ్ర ఒత్తిడి, నిరాశకు వ్యోమగాములు గురవుతారని అంచనా. ఆ ఒత్తిడిని కూడా వారు జయించాల్సి ఉంటుంది.

# ఈ బడ్జెట్లో ప్రజలకు దక్కేది గుండు సున్న



- ప్రతి రంగానికి ప్రతి వర్గానికి వెన్నుపోటు
- 6 గ్యారంటీలతోపాటు ఎన్నికల హామీలకు మంగళం
- అన్ని వర్గాలను మోసం చేసిన బడ్జెట్
- ఇది 40% కమిషన్ల కాంగ్రెస్ బడ్జెట్
- ఇచ్చిన మాటకు కాకుండా ఢిల్లీకి మూటలు పంపడం పైననే దృష్టి

**జయభేరి, హైదరాబాద్:**

రేవంత్ రెడ్డి అసమర్థతకు, చాతకానితనానికి, పరిపాలన వైఫల్యానికి నిలువుటద్దం ఈ బడ్జెట్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.. నమ్మి ఓటేసిన పాపానికి నాలుగు కోట్ల మందిని కాంగ్రెస్ నిలువునా ముంచిందని విమర్శించారు. పదేళ్ల ప్రగతి రథచక్రానికి పంచర్ చేసిన బడ్జెట్ ఇదని మండిపడ్డారు. ఇచ్చిన మాటకు కాకుండా ఢిల్లీకి మూటలు పంపడం పైననే బడ్జెట్ లో దృష్టి పెట్టారన్నారు. తెలంగాణ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమానికి పెను ముప్పులా ఉన్న 40% కమిషన్ కాంగ్రెస్ బడ్జెట్ ను బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలు, ఆడబిడ్డలు, రైతులు, రాష్ట్ర బడ్జెట్ పట్ల ఎంతో ఆశతో ఎదురు చూశారు. కానీ భట్టి విక్రమార్క గంటన్నర సుదీర్ఘ ఉపన్యాసం తర్వాత ఆరు గ్యారంటీలు గోవిందా గోవిందా అని అర్థమైంది. నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీ లు అనే మాటకు పాతర వేశారు.

నెలకు 2500 రూపాయలు ఇస్తామని ఏ మహిళలకైతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందో ఇప్పుడు ఆ మహిళలంతా ఈ బడ్జెట్ను చూసి షాక్ అయ్యారు. వంద రోజుల్లో 4000 రూపాయల పెన్షన్ వస్తుందని ఎదురుచూసిన వృద్ధులకు నిరాశ మిగిలిందని అన్నారు.తుల బంగారం దిక్కులేదు. నెలకు 2500 రూపాయల మహాలక్ష్మి దిక్కులేదు. నెలకు 4000 రూపాయల పెన్షన్ ఊసే లేదు.

కెసిఆర్ ప్రభుత్వంలో నేతన్నకు పెద్దపీట వేస్తూ చేనేతకు పెట్టిన బడ్జెట్ 1200 కోట్ల రూపాయలు. కానీ ప్రస్తుత బడ్జెట్లో వారికి కేవలం 370 కోట్లు మాత్రమే కేటాయించారు. ఫ్రీ బస్సుతో ఓవైపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. కానీ వారికి హామీ ఇచ్చిన ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు గురించి ఈ బడ్జెట్లో అతీగతి లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల మంది ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వాళ్ల గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

స్విగ్గి,జొమాటో లాంటి గిగ్ వర్కర్ల కోసం ఒక బోర్డు పెడతామని రాహుల్ గాంధీ గారే స్వయంగా చెప్పారు వారి గురించి కూడా ఒక మాట లేదు.73% ఫిట్మెంట్ లో కేసీఆర్ గారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేస్తే వారికి ఇంకా ఎక్కువ న్యాయం చేస్తామని అధికారంలోకి వచ్చి వారి గురించి బడ్జెట్లో ఒక మాట కూడా చెప్పలేదు పిఆర్సి గురించి కానీ పెండింగ్లో ఉన్న ఐదు డిఏ ల గురించి కానీ ఒక మాట కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించలేదు. కులగణన పేరుతో బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని దారుణంగా మోసం చేసింది.

యాదవ సోదరులకు ఇస్తానన్న గొర్ల గురించి ఈ ప్రభుత్వం బడ్జెట్లో పట్టించుకోలేదు. వైన్ షాపుల్లో 25% రిజర్వేషన్ ఇస్తానని గౌడ్ అన్నలకు ఇచ్చిన హామీని ఈ బడ్జెట్లో పట్టించుకోలేదు. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 12 లక్షలు దళితులకు ఇస్తామని గొప్పగా చెప్పుకొని దళితులకు వెన్నుపోటు పొడుస్తూ ఈ బడ్జెట్లో అంబేద్కర్ అభయ హస్తం గురించి మాట మాత్రం కూడా ప్రస్తావించలేదు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ అశోక్ నగర్ లో హామీ ఇచ్చారు. కానీ ఇవాళ నిరుద్యోగుల ఊసే ఎత్తడం లేదు.

కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్లు, చేసిన రిక్రూట్ మెంట్లకు అపాయింట్మెంట్ లెటర్లు ఈ ప్రభుత్వం ఇస్తూ తమ ఘనతగా చెప్పుకుంటుంటే నిరుద్యోగులు నవ్వుకుంటున్నారు. నిరుద్యోగ భృతి గురించి బడ్జెట్లో లేదు. 5 లక్షల విద్యా భరోసా కార్డు ప్రస్తావన లేదు. ఉన్న గురుకులాలనే నడపలేని అసమర్థులు 83 పైచిలుకు గురుకుల విద్యార్థులు చచ్చిపోతే ఏమి చేయలేని అసమర్థులు కొత్త స్కూళ్లు కడతామని బిల్డప్ ఇవ్వడం సిగ్గుచేటు. ఇవాళ హైదరాబాద్ మహానగరం అద్వాన నగరంగా మారింది. మున్సిపల్ శాఖను నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి అసమర్థతతో పనులన్నీ పెండింగ్లో పడిపోయాయి. పేదలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళితే కనీసం గోలీలు ఇచ్చే దిక్కులేదు.తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నాభిన్నం చేసింది. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ చేస్తామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలకు ట్రిలియన్లో ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా తెలియదు. ట్రిలియన్ డాలర్లు అప్పు మాత్రం చేసేలాగా ఉన్నారు. కెసిఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో నాలుగు లక్షల 17 వేల కోట్ల రూపాయల అప్పు చేస్తే ఆరోజు కాంగ్రెస్ నేతలు కారు కూతలు కూశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే ఒక్క సంవత్సరంలో లక్ష 60 వేల కోట్లు చేసింది. ముఖ్యమంత్రి అసెంబ్లీ లోనే ఒప్పుకున్నారు. 20% కమిషన్ పాలన దేశానికి సిగ్గుచేటు. 6 గ్యారంటీల అమలను పక్కనపెట్టి ఢిల్లీకి మూటలు పంపడానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది.మూసి లూటిఫికేషన్ మాత్రమే రేవంత్ ప్రథమ ప్రాధాన్యం. ఆ లూటిఫికేషన్ ద్వారానే ఢిల్లీకి మూటలు పంపుతున్నారు. ఏ ఒక్క ఊర్లోనైనా వందకు వందశాతం రుణమాఫీ జరిగిందని రుజువు చేస్తే మా శాసన సభ్యత్వాలను వదులుకుంటామని చేసిన చాలెంజ్ కు ప్రభుత్వం ఇప్పటిదాకా స్పందించలేదు. కోటిమంది రైతు కూలీలకు 12000 ఇస్తామని హామీ ఇచ్చి దాని గురించి ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ బడ్జెట్లో మాత్రం దాన్ని ప్రారంభించామని చెప్పుకుంటున్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా రైతు కూలీలు తమకు ₹12,000 వచ్చాయని చెప్తే ఏ శిక్షకైనా సిద్ధం. నిన్నటిదాకా 20% కమిషన్ గా ఉన్న ప్రభుత్వాన్ని, 40 శాతం కమిషన్ ప్రభుత్వంగా మార్చి ఢిల్లీకి మూటలు పంపేందుకు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది. రేవంత్ తెలివి తక్కువ తనం వల్ల ప్రభుత్వ అసమర్థ వల్లనే 73 వేల కోట్ల ఆదాయం పడిపోయింది. రేవంత్ రెడ్డి నెగిటివ్ పాలసీస్, నెగిటివ్ పాలిటిక్స్ వలన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గింది. మీడియా ముందు రంకెలు వేసే రేవంత్ రెడ్డి అంకెలు ఎందుకు ఆగమయ్యాయో చెప్పాలి. తమ బడ్జెట్ వాస్తవాలకు దగ్గరగా ఉంది. నేల విడిచి సాము చేయలేదని , గాల్లో మేడలు కట్టడం లేదని గత బడ్జెట్లో భట్టి గారు గొప్పగా చెప్పుకున్నారు. కానీ బడ్జెట్ ఎందుకు అంచనాలకు చేరుకోలేకపోయింది. 73 వేల కోట్ల ఆదాయం తగ్గిందని ముఖ్యమంత్రి ఎందుకు చెప్తున్నారో బట్టి విక్రమార్క గారు సమాధానం చెప్పాలి. నమ్మి ఓటేసిన పాపానికి నాలుగు కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది. పదేళ్ల ప్రగతి రథచక్రాన్ని పంచర్ చేసిన బడ్జెట్ ఇది.

రేవంత్ రెడ్డి అసమర్థతకు చాతకానితనానికి, పరిపాలన వైఫల్యానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గట్టిగా పడ్డ పునాది కాంగ్రెస్ ఒక సంవత్సరం పాలనలోనే బీటలు వారింది. ఆకాశం నుంచి పాతాళానికి ఆర్థిక వ్యవస్థ కూరుకుపోతున్నది. ఇందుకు కాంగ్రెస్ పార్టీని బాధ్యత తీసుకోవాలని అన్నారు.

ఆనాడు మేము సంవత్సరానికి 40,000 కోట్లు అప్పు చేస్తే కాంగ్రెస్ నేతలు రంకెలు వేసి నోటికొచ్చిన మాటలు మాట్లాడారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఒక్క సంవత్సరంలోనే 1,60,000 కోట్ల అప్పుచేసి ఒక్క కొత్త ప్రాజెక్టు ఒక కొత్త పథకాన్ని కూడా ప్రారంభించలేదు. మళ్లీ లక్షల కోట్ల అప్పుకు ఈ బడ్జెట్లో టార్గెట్ పెట్టుకున్నారు. తొండ ముదిరితే ఊసరవెల్లి అవుతుందనేది పాత సామెత. ఊసరవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అవుతుందనేది కొత్త సామెత. కాంగ్రెస్ ఉంది అంటేనే కరెంటు ఉండదు కాంగ్రెస్ కరోనా వైరస్ కంటే ప్రమాదం. కాంగ్రెస్ పాలనలో సంక్షేమానికి సమాధి. అభివృద్ధి అడ్రస్ గల్లంతు. ప్రజలకు ఇచ్చిన హామీలకు గోరి. కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రం 6000 కోట్ల రూపాయలను పప్పు బెల్లం లాగా పంచి పెట్టాలని అనుకుంటున్నారు. తెలంగాణ సొత్తును కాంగ్రెస్ కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ప్రజలు సిద్ధంగా లేరు. కాంగ్రెస్ కార్యకర్తలకు 6000 కోట్లు ఇవ్వడం యువ వికాసం కాదు తెలంగాణ వినాశనం. ఇప్పటికైనా ఢిల్లీకి మూటలు పంపే అలవాట్లు మానుకొని రైతుల ఆత్మహత్యల మీద దృష్టి పెట్టాలి. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే సిగ్గు లేకుండా ఈ ప్రభుత్వం అందాల పోటీలు పెడుతుంది. ఆ విషయాన్ని కూడా బడ్జెట్లో చెప్పుకోవడం సిగ్గుచేటు. ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్ ను మేము వ్యతిరేకిస్తున్నాంమని అన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్




**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ మండలం గొర్లి వాని పాలెం గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని , ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని కార్మికులునినాదాలు చేశారు. అనంతరం గని శెట్టి మాట్లాడుతూ రూ 600 రోజుకి వేతనం చెల్లించాలని పే స్లిప్పులు ఇవ్వాలని గని శెట్టి డిమాండ్ చేశారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోవడంతో కూలీల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కూలిలకు సకాలంలో బిల్లులు చెల్లించడం లెదన్నారు గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్లో నిదులకు కోత విదించి మేటిరియల్ చార్జీలు పెంచేసారని తెలిపారు దింతో ముందుగా కాంట్రాక్టర్లుకు బిల్లులు ముందు చెల్లించి కూలీలను తర్వాత చెల్లిస్తున్నారని తెలిపారు, 40 శాతం సమ్మర్ ఎలవెన్సులు అధికంగా చెల్లించాలన్నారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, టెంటు, మంచినీరు, ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తట్టా, పారా, గునపాపం టెంట్లు వంటి వాటికి కోత పెట్టారని తెలిపారు. రవాణా చార్జీలు కూడా ఎత్తివేయడం దుర్మార్గం అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కార్మికులు అడ్డుకోవాలని గని శెట్టి పిలుపు నిచ్చారు. కేటాయిస్తున్న నిధులు కూడా 2019 20 లో 71 వేల కోట్లు కేటాయించగా 2024కి వచ్చేసరికి పెంచకపోగా రూ 68వేల కోట్లకు తగ్గించారు. ఉపాధి హామీ కార్మికులు ఐక్యంగా పోరాడి పథకాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలి రెడ్డి. అప్పారావు, ఏ వరలక్ష్మి, మనీ, పార్వతి, ఉమా, అప్పల నరసింహ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదం పట్ల హర్షం

**జయభేరి, మేడ్చల్ :**

మాదిగ చిరకాల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ జాతి ఎప్పటికీ రుణపడి ఉంటుందని గుండ్లపోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ మాదిగ సోదరులకు ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చి గడచిన సంవత్సరంలోనే వర్గీకరణ అమలు చేయడం చాలా గొప్ప విషయమని కుండ భానుచందర్ అన్నారు. ఎన్నో ఏళ్లుగా మాదిగలు ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 సంవత్సరాల నుండి పోరాటం చేయడం జరిగిందని, గత ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా కాలయాపన చేస్తూ 10 సంవత్సరాల కాలయాపన చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పకుండా చేసి తీరుతుంది అన డానికి వర్గీకరణ ఒక నిదర్శనం అని కుండ భానుచందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రతి ఒక్కరికి మాదిగ జాతి ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు. ఇందిరమ్మ సోనియమ్మ రాజ్యంలో మాదిగలకు మాది ఉపకులాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని భానుచందర్ భీమా వ్యక్తం చేశారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యారంగం అభివృద్ధికి నోచుకోదా?




**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం 3,04,965 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టగా విద్యారంగానికి కేవలం 23,108 కోట్లు మాత్రమే కేటాయించారని 7.5%నిధులు మాత్రమే విద్యకు కేటాయించిందని , గత బడ్జెట్ కి ఈ బడ్జెట్ కి కేవలం 0.2%నిధులు కేవలం 1816కోట్లు మాత్రమే పెంచారని, ఇవి ఏ మేరకు విద్యారంగ అభివృద్ధికి సరిపోవని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో విద్యకు 15%నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని కానీ రెండవ బడ్జెట్ కేటాయింపులో కూడా ఆ హామీ మేరకు అయిన నిధులు కేటాయించకపోవడం సరికాదని, బడ్జెట్ ప్రసంగం లో ఉన్నత విద్య బలోపేతం ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధి ఊసే లేదని, ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని 11వేల కోట్లు కేటాయించామని చెపుతున్నారని మరి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవి, గురుకులాలు మోడల్ స్కూల్, మైనార్టీ స్కూళ్ళ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలల్లో మౌలిక వసతులకు ప్రత్యేక నిధులు ఊసే ఎత్తకుండా, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు, అద్దె భవనాల్లో నిర్వహణలో ఉన్నవాటికి కొత్త భవనాల నిర్మాణానికి నిధులు కేటాయింపు పై నిధుల చేయకపోవడం సరికాదని, ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ బకాయిలే 8000కోట్లు పెండింగ్ లో ఉన్నాయని వాటి ఊసే లేదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని చెప్పారని వాటి గురించి బడ్జెట్ లో ప్రస్తావన లేదని, మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు పై ప్రకటన దానికి నిధుల కేటాయింపు పై బడ్జెట్ లో మాట కూడా లేదని, బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని నిధుల కేటాయింపు లేదని కాంగ్రెస్ ప్రజా పాలనలో విద్యాశాఖ రేవంత్ రెడ్డి వద్ద ఉంది కాబట్టి నిధులు అధికంగా విద్య శాఖకు వస్తాయని ఆశిస్తే కాంగ్రెస్ కూడా విద్యను నిర్వీర్యం చేసే విధంగా నిధుల కేటాయింపు చేసిందని వెంటనే బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులను సవరించి విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ మండల కేంద్రంలో బీసీ లకు 42% రిజర్వేషన్ బిల్లుకు ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపి, నిన్న అసెంబ్లీ లో బిల్లు పాస్ చేసినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియచేయడంతో పాటు దేవరకొండ మండల కేంద్రలో ఉన్న డా. BR అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్, దేవరకొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, మాజీ ఎంపీపీ జానీ యాదవ్, మాజీ జెడ్పిటిసి మారపాకుల అరుణ సురేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్న వెంకటేశ్వర్లు, దేవరకొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు యూనిస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్, మాజీ సర్పంచ్ లు. మాజీ ఎంపీటీసీ సభ్యుల, మాజీ ప్రజాప్రతినిధులు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. యూత్ కాంగ్రెస్ నాయకులు. మండల Sc విభాగం నాయకులు. Bc విభాగం నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# హింగ్లా మాత ఆలయ నిర్మాణానికి విరాళం

**జయభేరి, కొండ మల్లె పల్లి :**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని కొర్ర తండ గ్రామపంచాయతీలో కొలువుదీరుతున్న హింగ్లా మాత ఆలయ నిర్మాణానికి తన వంతు కృషిగా రెండు లక్షల తొమ్మిది రూపాయలు(2,00,009/) విరాళం ప్రకటించిన BRS పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ హింగ్ల మాత కరుణ కటాక్షాలు నియోజక ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. హింగ్ల మాత చాలా శక్తివంతమైన దేవత అని మాన నల్గొండ జిల్లాలో ఎక్కడ లేని విధంగా కొర్ర తండలో హింగ్ల మాత గుడి నిర్మించడం చాలా సంతోషకరమని అన్నారు. అదేవిధంగా హింగ్ల మాత ఆశీస్సులు దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై అదేవిధంగా కొర్ర తండా ప్రజలపై ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గుడి బావోజీ ఖంద్య నాయక్, గోపాల్ నాయక్, పూజారిలు లక్కీరామ్, తుల్సిరామ్, తండా పెద్దలు బాగుడు, కొమ్మ్య, ఛత్రియ, నామ, మొత్య, తనేశా, నాను, శంకర్, హేతిరం, గొర్య, తండా మాజీ సర్పంచ్ లచ్చిరాం, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగరాజ్ నాయక్, యువ నాయకులు చైతన్య నాయక్, కోటేష్ నాయక్, నగేష్, నీలాదర్, మాత్య, తండా పెద్దలు మహిళలు, యువకులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట



- సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రాధాన్యత
- మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, మర్చి 19 :**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డితో కలసి శ్రీగిరిపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులను మంజూరు చేస్తూండగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి రూ 5 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుండగా, ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన పనుల ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించినట్లు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కెసిఆర్ ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాలు పొందుతున్నప్పటికీ ఇక్కడి ప్రజలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమని నిలదీశారు. ఆయన హయాంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ఫాంహౌజ్ వీడాల్సిన అవసరం ఉందని, పెండింగ్ పనులను ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని తెలిపారు. మూడుసార్లు గెలిపించిన ఇక్కడి ప్రజల బాగోగులు దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ బయటకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నేతలు కుమార్, చిమ్మి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, వూడెం శ్రీనివాస్ రెడ్డి, సురేష్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలి

**జయభేరి, మేడిపల్లి :**

సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు సుధీర్ బాబు ఐపిఎస్. బుధవారం సాయంత్రం 06.00 గం.లకు సుధీర్ బాబు ఐపిఎస్, కమిషనర్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనికి చేసి, ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు, అలాగే ఏరియాలో జరుగుతున్న వీసీబుల్ పొలిసింగ్ గూర్చి ఆరా తీస్తూ ప్రజలకు చట్టాల పైన, సైబర్ క్రైమ్ అవగాహన ఇవ్వాలని చెప్తూ, అలాగే సేఫ్ కాలనీ మరియు సేఫ్ సిటీ లో బాగంగా కాలనీలలో మీటింగ్ లు పెట్టి నేరాల నియంత్రణ గూర్చి అవగాహన కల్పించాలన్నారు. సిబ్బందికి తగిన సూచనలు ఇస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు, వీసీబుల్ పొలిసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**జయభేరి, గుడిపల్లి :**

ఒక గుంటభూమి లేని నిరుపేద అయినా N. వెంకటయ్య (హండు) చని చనిపోవడం తో దినలకు 500 మందికి సరిపడే కిరణం సరుకులకు మానవ దృక్పథంతో 7000 వేల రూపాయలు ఇచ్చి వారికి అర్థికసహాయం చేసిన కున్రెడ్డి రాజశేఖరరెడ్డి. గ్రామస్తులు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి లేనివారికి సహాయం చేసే గుణంలో ముందుంటాడని ఎవ్వరు సహాయం అడిగిన తనకు తోచిన సహాయం చేస్తుంటాడని తెలియజేసినారు. నిమ్మల సత్తి, ch.హరీష్, జినుకల అంజి కుటుంబ సబ్యులు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మనిషి ప్రాణాలను కాపాడిన డాక్టర్ కు సన్మానం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో వినాయక హాస్పిటల్ కి చెందిన డాక్టర్ విజయకుమార్ (క్లినికల్ కార్డియాలజిస్ట్) నీ భారతీయ జనతా పార్టీ తరపున శాలువాతో సత్కరించిన దేవరకొండ బిజెపి నాయకులు సోమవారం గుండెపోటుతో కుప్ప కూలిన వ్యక్తిని సిపిఆర్ చేసి ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడి ప్రముఖులచే ప్రశంసలు అందుకున్న డాక్టర్ విజయకుమార్ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వ్యక్తిగత జీవితాలను సైతం పక్కనపెట్టి నిత్యం రోగుల ఆరోగ్యం ప్రాణాలు సర్వంగ భావించి నిస్వార్థ సేవలు చేస్తున్న ప్రాణదాతలు సేవలు వెలకెట్టలేవని బిజెపి నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ మాట్లాడుతూ వాస్తవానికి దేవరకొండ పట్టణంలో వైద్య వృత్తి కత్తి మీద సాముల అయిందని వెనుకబడిన గిరిజన ప్రాంతంలో ఇలాంటి గొప్ప డాక్టర్లు ఉండడం మనందరి అదృష్టంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల అంజయ్య, జల్దా భాస్కర్, నారాయణదాసు చండీశ్వర్, గంజి హరి, వజ్ర కుమార్, చిత్రం ఉదయ్, రంజిత్ రెడ్డి, ఎర్ర బిక్షపతి, రాము నాయక్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తహసీల్దార్ కి వినతి పత్రం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం మర్రిచెట్టు తండా గ్రామంలో రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని బాణావత్ పాండు అనే రైతు యొక్క గడ్డివాము, పైపులు తదితర వ్యవసాయ సామాగ్రి పూర్తిగా కాలిపోయినందున నిరుపేద కుటుంబానికి చెందిన రైతును ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలని ఈరోజు రైతులతో కలిసి దేవరకొండ తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందించారు వారి వెంట రైతులు పాండు, బాలు, శత్రు తదితరులు ఉన్నారు.




## శ్రీ రుణ విమోచన లక్ష్మీ గణపతి స్వామి వారి పంచమ వార్షికోత్సవ సంబరాలు

**జయభేరి, పరవాడ:**

శ్రీ రుణ విమోచన లక్ష్మీ గణపతి స్వామివారి ఐదవ వార్షికోత్సవ సందర్భంగా లంకెలపాలెం ఏడుమెట్ల మర్రిపాలెం బస్టాప్ ఆలయం వద్ద రేపు వార్షికోత్సవ సంబరాలు నిర్వహించనున్నామని ఆలయ ధర్మకర్త దానబోయిన అప్పలనాయుడు తెలిపారు. వార్షికోత్సవ సందర్భంగా ఉదయం 8 గంటల నుండి స్వామివారికి మహన్యాస పూర్వక పంచామృతాభిషేకం, లక్ష్మీ గణపతి హోమం, నీరాజనం మంత్రపుష్ప అభిషేకములు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఉదయం 8 గంటల నుండి అగనంపూడి సత్యసాయిబాబా వారిచే లలిత పారాయణం మరియు భజన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి ఆశీర్వాదాలు పొందాలని ఆయన కోరారు.

## జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విలువల బడి కార్యక్రమం



**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా,పరవాడ మండలం,ముత్యాలమ్మపాలెం గ్రామంలో బుధవారం సాయంత్రం 5:00 గంటలకు సీబీఐ మాజీ జేడీ వి వి లక్ష్మీనారాయణ పిలుపు మేరకు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపీపీ స్కూల్ వద్ద విద్యార్థులకు ఉపయోగపడే అంశాలతో కూడిన విలువల బడి అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర కన్వీనర్, జేడీ ఫౌండేషన్ కారుమూడి అను, ముత్యాలమ్మపాలెం గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు ,ఎంపీటీసీ అరిజిల్లి దేవి రవి, మండల పరిషత్ కొ ఆప్షన్ సభ్యులు మైలపల్లిఅప్పన్న మాజీ ఎంపీటీసీ చింతకాయల అమ్మోరు,స్కూల్ కమిటీ చైర్మన్ చింతకాయల దేవుడు మరియు గ్రామ ప్రజలు ,యువకులు పాల్గొన్నారు.

## మూడుచింతలపల్లిలో ఇందిరమ్మ ఇళ్ళ నమూనా పరిశీలన

- ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్న ఎంపిడివో గీతారెడ్డి



**జయభేరి, మర్చి 19:**

మూడు చింతలపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నమూనాను ఎంపిడివో గీతారెడ్డి, హౌసింగ్ ఏఈ అల్లాజీ లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి పలు విషయాలను వారు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులలో భాగంగా గుమ్మం ప్రధాన ద్వారాన్ని బిగించినట్లు ఎంపిడివో గీతారెడ్డి తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వారు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మంగతాయారు. కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, ఏఈఓ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు కార్యక్రమనికి అర్ధిక సహాయం అందజేత

- BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్



**జయభేరి, డిండి :**

డిండి మండల కేంద్రం లో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనక గల హజ్రత్ ఖాజ సయ్యద్ అమీరుద్దీన్ చిస్తి మీర్జాయి ఖలందరి హజ్రత్ ఖాజ సయ్యద్ యూసుఫోద్దీన్ చిస్తి మీర్జాయి ఖలందరి దర్గా దగ్గర నిర్వహించబోయే 76వ ఊర్సె షరీఫ్ సందర్భంగా నేడు నిర్వహించబోయే గందోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి BRS పార్టీ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్యా రమేష్‌నాయక్ దర్గా కమిటీ సభ్యులకు 20000 (ఇరవై వేలు) రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్ మహమ్మద్, ఎం.డి రషీద్, గుర్రం సురేష్,ఎం డి బాసీత్, జహంగీర్, కరీమ్, అవెజ్, దర్గా కమిటీ సభ్యులు చాంద్ పాషా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్దాల్లో అంకెల్లో అప్పుల్లో దోపిడీలో బీఆర్ఎస్ సర్కార్ ను మించిన కాంగ్రెస్..?

- 6 గ్యారంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్ తీరు
- కేటాయింపులకు ఆచరణకు పొంతనే లేని బడ్జెట్
- మేనిఫెస్టోలోని 10 శాతం హామీలను కూడా అమలు చేయలేని అసమర్ధ సర్కారని తేలిపోయింది.
- విద్య, వైద్య రంగాల కేటాయింపులు దారుణం, అభయ హస్తం కాదు మహిళల పాలిట శూన్య హస్తమని నిరూపించిన బడ్జెట్,
- 2 లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతి ఊసేలేదు
- వృద్ధుల పెన్షన్ పెంపును గాలికొదిలేసిన బడ్జెట్
- విద్యార్థుల భవిష్యత్తును చిదిమే బడ్జెట్
- రైతుకిచ్చిన హామీలన్నీ హుష్ కాకి

ఇచ్చిన హామీలను నెలబెట్టుకునే మోదీ సర్కార్ తో గోబెల్స్ ను మించి అబద్ధాలు కోరు కాంగ్రెస్ కు పోలికా?




**జయభేరి, హైదరాబాద్:**

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే.. డొల్ల అని తేలిపోయింది ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయింది. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటు. పైగా 10 సార్లు చెబితే అబద్దమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటు,

ఎందుకంటే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇది. 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక చిత్తు కాగితంగా మార్చినట్లు ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైంది. మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే అబద్ధాలు అంకెల గారడీ 6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉంది. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తోంది. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం. అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేది.

దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు కన్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నాం.

## కెసిఆర్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

- వర్గల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి కిరణ్

**జయభేరి, వర్గల్, మర్చి 19 :**




యూత్ కాంగ్రెస్ వర్గల్ మండల అధ్యక్షుడు పంజల సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో బుదవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియో జకవర్గం గౌరారం పోలీస్ స్టేషన్ లో కేసీఆర్ కనబడుటలేదు అని ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా సాయి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ఎన్నికల్లో గెలిచిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకుండా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా, ఫామ్ హౌస్ కె పరిమితమయ్యారని వెంటనే గజ్వేల్ నియోజకవర్గం లో పర్యటించి స్థానిక సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ప్రతిరోజు వచ్చి ఇక్కడ ప్రజలతో మాట్లాడాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట యూత్ కాంగ్రెసు అధ్యక్షులు పొన్నాల రాజశేఖర్ రెడ్డీ తునికి ఖాల్సా నాయకుడు కొండల్ రెడ్డీ, ప్రశాంత్ ,గుడ్ల శ్రీహరి గౌడ్, పంజాల సాయి కుమార్ గౌడ, పాశం నవీన్, నిలం మధు, మహేష్ కరుణాకర్ ,యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట మండల విద్యాధికారిగా కమలాకర్

- మండల విద్యాధికారి కి అభినందనలు తెలిపిన మండల ఉపాధ్యాయులు

**జయభేరి, మర్చి 19:**




శామీర్ పేట మండల విద్యాధికారిగా కమలాకర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు మండల వనరుల కేంద్రంలో ఆయనను కలిసి పుష్ప గుచ్చం అందచేసి అభినందించారు. మండలంలోని పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంపొందించే దిశగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల విద్యాధికారి వసంత కుమారి, టిఎస్ యుటీఎఫ్ శామీర్ పేట మండల అధ్యక్షులు పి తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి కుమార్, పీఆర్ టీయుటీఎస్ పీఆర్ టీయుటీ ఎస్ అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి గోపాల్, పీఆర్ టీయుటీ ఎస్అసోసియేట్ అధ్యక్షులు రవీంద్ర చారి, టిపీఆర్ టీయు అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, టియుటీఎఫ్ అధ్యక్షులు పి రాజు, శామీర్ పేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయులు రాజు, శంకర్ నాయక్, వెంకటేష్, చంద్రశేఖర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ తలంబ్రాల బుకింగ్స్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ డిపోను నల్గొండ రీజినల్ మేనేజర్ కే జాన్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిపో కార్యాలయంలో రాబోయే శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ తలంబ్రాల బుకింగ్స్ సంబంధించిన కరపత్రాలను డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్టీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న లాజిస్టిక్(కార్గో) పార్సిల్ సర్వీస్ ద్వారా రూ.151 చెల్లిస్తే స్వామి వారి కల్యాణ తలంబ్రాలను ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్గో పార్సిల్ సర్వీస్ సెంటర్ దగ్గర, ఆన్లైన్లో కూడా బుక్ చేసుకోవచ్చని అన్నారు. దేవరకొండ డిపో పరిధిలోని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, మరిన్ని వివరాలకు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరిలాల్, 9151298694ను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఆర్టీసీ ఉద్యోగులు సిబ్బంది, పాల్గొన్నారు.



## అంకెల గారడీ తప్ప హామీల అమలు ఎక్కడ

- ఆరు గ్యారెంటీల ఊసే లేని బడ్జెట్
- గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**జయభేరి, గజ్వేల్, మర్చి 19 :**

ప్రభుత్వం ఇవాళ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంకెల గారడీ తప్ప ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఎక్కడ కనబడడం లేదని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీల అమల్లో మాత్రం మొండి చేయి చూపిస్తుందని అన్నారు ప్రజలకు నేరుగా దక్కాల్సిన సంక్షేమ పథకాల అమలు విషయంలో ఇవాల్టి బడ్జెట్ కూడా గతంలో లాగానే అంకెలకే పరిమితమైందన్నారు. 6 గ్యారంటీలతోపాటు అనేక వర్గాల ప్రజలకు దాదాపు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలు గడిచిన ఏ హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోయిందన్నారు ఈ బడ్జెట్లో సైతం వాటికి నిధులు కేటాయించకపోవడం వల్ల ఆ హామీలు ఇక నెరవేరవని స్పష్టత వచ్చింది అన్నారు ప్రజల్ని మోసగించడంలో కాంగ్రెస్ పార్టీ తర్వాతే ఇంకా ఎవరైనా అని ప్రజల పట్ల, సంక్షేమం పట్ల ఏమాత్రం పట్టింపు లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.అధికారంలోకి రావడం అందిన కాడికి దోచుకోవడం తప్ప రాష్ట్ర ఆదాయాన్ని పెంచాలి పేదలకు పంచాలనే విధానానికి ఈ ప్రభుత్వం తిలోదాకాలు ఇచ్చిందని అన్నారు.వ్యవసాయానికి పెద్ద పీట అని చెప్పి అటు రైతులని భ్రమ పెట్టి కనీసం రైతుబంధు అమలు విషయంలో కూడా రైతులకి సరైన టైములో ఇవ్వడం లేదు. మహిళలకి లక్ష కోట్ల రుణాలు అందిస్తున్నామని చెప్పి ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మాత్రం ఐదు లక్షలకు దాటి ఇవ్వడం లేదు. బ్యాంకులు ఇచ్చే రుణాలు చూపించి మహిళలని మహాలక్ష్మిలను చేస్తామని ఇటు మహిళల్ని కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేస్తుందన్నారు. యువ వికాసం పేరుతో యువకుల్ని మోసగించి ఈ బడ్జెట్లో సైతం నిరుద్యోగ భృతి కి గాని యువకుల అభ్యున్నతిగాని ఎటువంటి పథకాన్ని పెట్టలేదు పెట్టిన రాజీవ్ యువశక్తిని కార్యకర్తలకు పంచుదామని బహిరంగంగానే ముఖ్యమంత్రి మాట్లాడడం నిరుద్యోగులను వహించడమే.మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి ఇవాళ ఉద్యోగాల ఊసే లేకుండా బడ్జెట్ ప్రసంగం ముగించారు. ఒక యంగ్ ఇండియా స్కూల్ లకి ప్రాధాన్యమిచ్చి విద్య రంగాన్ని మొత్తం గాలికి వదిలేసారు. రియంబర్స్మెంట్లు ఇవ్వక ఇవాళ అనేక మంది విద్యార్థులు అటు కళాశాలల యజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయి వాటికి పరిష్కారం ఈ బడ్జెట్ లో చూపలేదు.ప్రభుత్వ వైద్య రంగానికి సరైన కేటాయింపే లేదు.ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో సంక్షేమ పథకాలను కొనసాగించడంలో ఈ బడ్జెట్ ఎటువంటి శ్రద్ధ చూపలేదు,ఈ బడ్జెట్ పేద ప్రజల బడ్జెట్ కాదు. గత బడ్జెట్లో చెప్పిన అనేక విషయాలు మళ్లీ ఈ బడ్జెట్లో రిపీట్ చేశారే తప్ప ఎక్కడ వాటి అమల్లో చిత్తశుద్ధి కనిపించడం లేదు రేషన్ కార్డులు ఇస్తున్నామని కథ బడ్జెట్లో చెప్పి మళ్లీ ఇవ్వాళ కూడా అదే రిపీట్ చేశారు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించి నాలుగు లక్షల ఇళ్లను కడతామని గత బడ్జెట్లో చెప్పినప్పటికీ ఒక్క ఇల్లు కూడా పూర్తి చేయలేదు.తిరిగి మళ్లీ అదే విషయాన్ని ఈ బడ్జెట్లో ప్రస్తావించడం సిగ్గుచేటు.




## శ్రీదేవితో పెళ్లికి నో.. కారణం ఏంటి?

అతిలోక సుందరి శ్రీదేవి గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. అందానికి అందం, మంచి నటనతో ఎంతో మంది ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. తెలుగు,తమిళ, హిందీ భాషల్లో దాదాపు అందరు స్టార్ హీరోల సరసన నటించి మెప్పించిన శ్రీదేవి అనూహ్యంగా 54 ఏళ్ల వయస్సులో కన్ను మూసారు. శ్రీదేవి మరణాన్ని ఎవరు జీర్ణించుకోలేకపోయారు. అయితే శ్రీదేవి తెలుగులో కూడా మంచి సినిమాలు చేసింది. చిరంజీవి జోడీగా ఆమె నటించిన జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమాతోనే ఆమెని అతిలోక సుందరి అని ముద్దుగా పిలుచుకుంటున్నారు.

శ్రీదేవిని చాలా మంది దేవతలా ఆరాధిస్తారు. రామ్ గోపాల్ వర్మ లాంటి అభిమానులు అయితే పిచ్చి పిచ్చిగా ప్రేమిస్తుంటారు. అయితే శ్రీదేవి పెళ్లి అనేది చాలా విచిత్రంగా జరిగింది. అంత అందం స్టార్‌డమ్ ఉన్న శ్రీదేవి పెళ్లై పిల్లలు ఉన్న నిర్మాత భోనీకపూర్ తో జరిగింది. అయితే అంతకు ముందు శ్రీదేవిని ఓ స్టార్ హీరోకు ఇచ్చి పెళ్ళి చేయాలి అని ఆమె తల్లి భావించగా, ఆ హీరోని మాత్రం శ్రీదేవి చేసుకోలేదు. ఆ హీరో మరెవరో కాదు మురళీ మోహన్ . ఆయన ఓ ఇంటర్వ్యూలో స్వయంగా శ్రీదేవితో పెళ్లికి ఎందుకు నో చెప్పాడు అనే విషయాన్ని వెల్లడించాడు.

మురళీ మోహన్ తన కెరియర్‌లో దాదాపు 400 వరకూ సినిమాల్లో నటించారు. నటుడిగా కొనసాగుతూనే బిజినెస్ మెన్ గా, నిర్మాతగా, రాజకీయ నాయకుడిగా అన్ని రంగాలలో సత్తా చాటారు. అయితే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. శ్రీదేవి తల్లికి నన్ను, నా పద్ధతులను చూడగానే అల్లుడిగా చేసుకోవాలని అనుకున్నారట. ఇదే విషయాన్నీ శ్రీదేవికి కూడా చెప్పి ఒప్పించారు కూడా. ఓసారి శ్రీదేవితో కలిసి ఆమె తల్లి మురళీమోహన్ ఇంటికి కూడా వచ్చారట.. అయితే అప్పుడు వారికి తెలిసింది ఏంటంటే అప్పటికే మురళీమోహన్ కు పెళ్ళై ఇద్దరు పిల్లలున్నారు. ఆ విషయం ఆమెకు తెలియక శ్రీదేవిని పెళ్లి చేసుకోమని అడిగారట. అయితే తనకు పెళ్ళై పిల్లలున్నారని , కుదరదని చెప్పారట మురళీమోహన్. ఈ విషయాన్ని మురళీమోహన్ ఓ ఇంటర్వ్యూలో స్వయంగా చెప్పుకొచ్చారు.

## మల్టీస్టారర్‌కు అసలైన నిర్వచనం



మణిరత్నం దర్శకత్వంలో తాను నటిస్తున్న 'థగ్‌లైఫ్' సినిమా గురించి అగ్ర నటుడు కమల్‌హాసన్ ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. 'నాయగన్' వంటి కల్ట్‌క్లాసిక్ చిత్రాన్ని అందించిన ఈ ద్వయం 37 ఏండ్ల విరామం తర్వాత 'థగ్‌లైఫ్'తో ప్రేక్షకుల ముందుకురాబోతుండటం విశేషం. ఈ నేపథ్యంలో ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు కమల్‌హాసన్. ఈ చిత్రం ద్వారా మణిరత్నం మల్టీస్టారర్‌కు అసలైన నిర్వచనాన్ని అందించబోతున్నారని చెప్పారు. దక్షిణ, ఉత్తర భారతానికి చెందిన ప్రతిభావంతులైన నటీనటుల కలయికలో అద్భుతమైన కంటెంట్‌తో ఈ సినిమా రూపొందుతున్నదని తెలిపారు. "థగ్‌లైఫ్' నిస్సందేహంగా గ్రేట్ మల్టీస్టారర్ అవుతుంది. ఇందులో నటించేవారు తిరుగులేని స్టార్‌డమ్‌ను సంపాదించుకుంటారు. ఎందరో యువనటులు ఇందులో భాగం కావడం ఆనందంగా ఉంది. సినిమాలోని ప్రతీ పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటుంది. తప్పకుండా ప్రేక్షకులు ఓ గొప్ప చిత్రాన్ని చూడబోతున్నారు' అని కమల్‌హాసన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సినిమాలో శింబు, త్రిష, నాజర్, జోజూజార్జ్, అశోక్ సెల్వన్, ఐశ్వర్యలక్ష్మి తదితరులు నటిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం జూన్ 5న విడుదల కానుంది.



## విల్లు వంటి ఒంపు సొంపులతో..

దిశా పటాని ప్రధానంగా హిందీ చిత్రాలలో పని చేస్తున్నారు. పటాని తెలుగు చిత్రం లోఫర్ తో సినీ రంగ ప్రవేశం చేసింది. బయోపిక్ గా వచ్చిన **M.S** ధోని తో తన మొదటి హిందీ చిత్రం. ఇటీవల పాన్ వరల్డ్ బ్లాక్ బస్టర్ సినిమా కల్కి **2898 AD**లో ప్రభాస్ పక్కన నటించింది. ఆమె ఫోర్బ్స్ ఇండియా **2019** సెలబ్రిటీ **100** జాబితాలో కనిపించింది. తాజాగా కొన్ని సిజ్లింగ్ ఫొటోలతో కుర్రాళ్లను ఫిదా చేస్తుంది ఈ బ్యూటీ. **2013**లో ఇండోర్ వేదికగా జరిగిన పాండ్స్ ఫెమినా మిస్ ఇండియా వేడుకలో మొదటి రన్నరప్‌గా నిలిచింది ఈ వయ్యారి. **2015**లో మెగా హీరో వరుణ్ తేజ్ సరసన తెలుగు యాక్షన్ డ్రామా సినిమా లోఫర్ తో చలనచిత్ర అరంగేట్రం ఈ వయ్యారి భామ. **2016**లో సుశాంత్ సింగ్ హీరోగా ఎం.ఎస్. ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీలో ఓ కీలక పాత్రలో నటించింది ఈ అందాల తార. ఇటీవల తెలుగు ఇండియన్ ఎపిక్ సైన్స్ ఫిక్షన్ డిస్టోపియన్ చిత్రం కల్కి **2898** ఏడిలో ప్రభాస్ పక్కన ఆకట్టుకుంది. ప్రస్తుతం సూర్య హీరోగా తెరకెక్కుతున్న కంగువ అనే ఓ తమిళ సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తుంది ఈ బ్యూటీ. దీంతో పాటు వెల్కమ్ టు ది జంగిల్ అనే ఓ హిందీ సినిమా కూడా చేస్తుంది ఈ ముద్దుగుమ్మ.



## ఈ అమ్మడి స్పీడ్ మామూలుగా లేదుగా..

కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించిన రెట్రో చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ చిత్రంలో స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో నటిస్తుండగా, పూజా హెగ్డే హీరోయిన్ గా చేస్తుంది. ఈ చిత్రం **మే 1, 2025**న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా తర్వాత, సూర్య తన **45** చిత్రంలో నటిస్తున్నాడు. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ సినిమా తర్వాత సూర్య తమిళ చిత్రం వాడివాసల్ లో నటించనున్నాడని తెలిసిందే. వీటితో పాటు లక్కీ భాస్కర్, సార్ లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలకు దర్శకత్వం వహించిన టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి డైరెక్షన్లో కూడా ఓ సినిమా చేయనున్నారు సూర్య. ఈ సినిమాకు సంబంధించిన ప్రకటనలు త్వరలో వెలువడతాయని కూడా చెబుతున్నారు. ఇప్పటికే ఈ సినిమా గురించి కొలువుడ్ లో ఆసక్తికర టాక్ నడుస్తుంది. ఇంకా అనౌన్స్ కానీ ఈ సినిమాలో నటించే హీరోయిన్ గురించి కూడా ఇప్పుడు టాక్ వినిపిస్తుంది. ఈ చిత్రంలో నటి మమిత బైజు కూడా ఒక ప్రధాన పాత్రలో నటించనుందని ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. వీరిద్దరూ గతంలో దర్శకుడు బాలా దర్శకత్వం వహించిన వనంగాన్ చిత్రంలో నటించారు. కానీ ఆ సినిమా నుంచి అనివార్యకారణాల వల్ల సూర్య, మమిత ఇద్దరూ తప్పుకున్నారు.ఆ తర్వాత అరుణ్ విజయ్, రీత నటించారని చెబుతారు. ఈ పరిస్థితిలో, దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించబోయే చిత్రంలో నటి మమితా బైజు కూడా ప్రధాన పాత్ర పోషిస్తుందని వార్తలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది. ఇటీవలే ధనుష్ హీరోగా నటిస్తున్న సినిమాలోనూ ఈ అమ్మడు ఛాన్స్ అందుకుంది.



## యూకే పార్లమెంట్‌లో చిరంజీవికి సత్కారం..

మెగాస్టార్ చిరంజీవి.. ఇది ఒక పేరు కాదు బ్రాండ్. ఇండియన్ సినిమాలో తనకంటూ ప్రత్యేక పేజ్ లిఖించుకున్నారు. నాలుగున్నర దశాబ్దాలకు పైగానే టాలీవుడ్ ఇండస్ట్రీని రూల్ చేస్తున్న చిరంజీవి ఎన్నో అవార్డులని కూడా అందిపుచ్చుకున్నారు. తాజాగా యుకే పార్లమెంట్ నుంచి అరుదైన సత్కారం అందుకున్నారు. చిరంజీవికి యూకే పార్లమెంట్‌లోని గ్రూప్ ఆఫ్ ఎంపీలు కలిసి లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్‌తో సత్కరించారు. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ తదితరులు పాల్గొని చిరంజీవికి అవార్డ్ అందించారు. చిరంజీవిని హౌజ్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించగా, అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సినిమాలతో పాటు ప్రజాసేవ, దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేసింది బ్రిడ్జ్ ఇండియా సంస్థ. బ్రిడ్జ్ ఇండియా సంస్థ అనేది యూకేలో ఒక ప్రముఖ సంస్థ. ఇది పబ్లిక్ పాలసీ రూపకల్పనలో కృషి చేస్తుంది. అలాగే వివిధ రంగాల్లోని వ్యక్తులు సాధించిన విజయాలు.. వారు తమ చుట్టూ ఉన్న సమాజంపై చూపించిన ప్రభావం మరింత విస్తృతం కావాలనే ఉద్దేశంతో ఇలా సత్కరిస్తూ ఉంటారు. అయితే బ్రిడ్జ్ ఇండియా సంస్థ లైఫ్ టైమ్ ఆచీవ్‌మెంట్ అవార్డును తొలిసారిగా చిరంజీవికి అందజేసింది. అందజేస్తోంది. ఇది చిరంజీవి కీర్తి కీరటంలో మరో కలికితురాయిగా నిలుస్తుంది.

ఇక ఇటీవలి కాలంలో చిరంజీవి వరసగా అవార్డులు, గౌరవాలు అందుకుంటూనే ఉన్నారు. గతేడాది దేశ రెండో అత్యున్నత పురస్కార్ పద్మ విభూషణ్ చిరంజీవి కీర్తి కిరీటంలో చేరింది. అలాగే డాన్సుల్లో ఆయన సాధించిన ఘనతని గుర్తించి గిన్నీస్ బుక్‌లో చోటిచ్చారు. డాన్సుల్లో గిన్నీస్ రికార్డు అందుకున్న నటుడు ప్రపంచంలో మెగాస్టార్ చిరంజీవి తప్ప ఎవరూ లేరు. 156 సినిమాల్లో.. 537 పాటల్లో.. 24000 డాన్స్ మూవ్స్ చేసారు చిరంజీవి. ఏఎన్నార్ శత జయంతి వేడుకల్లో అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్ 2024లో భాగంగా చిరంజీవికి ప్రతిష్టాత్మక ఏ.ఎన్.ఆర్ జాతీయ అవార్డును ప్రదానం చేసిన విషయం తెలిసిందే.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com